APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 181 | పేజీలు : 04 వెల రూ. 2/- | సోమవారం 24-08-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 181 | PAGES : 04 PRICE : 2 | MONDAY 24 AUGUST 2026

## అమెరికాతో యుద్ధంలో ఉన్నాం: కెనడా ప్రధాని సంచలనం

- కెనడా వస్తువులపై 50 శాతం సుంకాలు విధించిన అమెరికా
- ఇది మా సార్వభౌమాధికారంపై దాడి అని కార్నీ వ్యాఖ్య
- అమెరికాపై ప్రతీకార సుంకాలకు సిద్ధమైన కెనడా



అగ్రరాజ్యం అమెరికాతో తాము యుద్ధంలో ఉన్నామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం మేర సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## హర్మూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

- హర్మూజ్ జలసంధిని అమెరికా కొత్త భూభాగంగా అభివర్ణించిన ట్రంప్
- మ్యాప్ సహా సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను భ్రమలుగా కొట్టిపారేసిన ఇరాన్



అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా మిగతా 2లో

## అమెరికాకు సహకరిస్తే శత్రువులుగానే చూస్తాం

- అమెరికా ఆర్థిక యుద్ధంలో పాలుపంచుకోవద్దన్న ఇరాన్
- అమెరికా దిగ్బంధనంలో చేరొద్దని పొరుగు దేశాలకు హెచ్చరిక
- అలా చేస్తే హర్మూజ్ జలసంధిని మూసేస్తామన్న ఇరాన్
- అమెరికా చర్యలు విఫలమవుతాయని జోస్యం



తమపై అమెరికా సాగిస్తున్న ఆర్థిక యుద్ధంలో ఏ దేశమైనా పాలుపంచుకుంటే, ఆ దేశాన్ని కూడా తమ శత్రువుగానే పరిగణిస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా 2లో

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి



- '22ఏ'పై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్
- ధరణికన్నా భూభారతితోనే ఎక్కువ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- భూదందా బాధితులకు ఉచిత న్యాయ సాయం అందిస్తామని వెల్లడి

భూభారతి పేరిట లక్షలాది ఎకరాల ప్రైవేటు భూములను 22ఏ నిషేధిత జాబితాలోకి చేర్చి దందా చేస్తున్న వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత రెండు, మూడేళ్లలో 22ఏలో చేర్చిన, తొలగించిన భూములపై విచారణ జరగాలన్నారు. బాధితులకు మండలస్థాయి నుంచి మిగతా 2లో

## హైదరాబాద్‌కు వచ్చాక అన్నీ మాట్లాడతా

### లండన్ పర్యటన సక్సెస్..

- ఆ కారణంతోనే యూఎస్ పర్యటనకు.. కేంద్రం అనుమతి నిరాకరించింది: సీఎం రేవంత్ రెడ్డి
- రాజకీయ కారణాలతోనే.. అమెరికా పర్యటన రద్దుపై రేవంత్ స్పందన
- రాజకీయ కారణాలతో కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణకు సంబంధించిన అన్ని అంశాలపై మాట్లాడతానని తెలిపారు.
- ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ విషయాలపై ఆదివారం క్లుప్తంగా మాట్లాడారు.
- కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.
- సీఎం మునుపటి షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి అమెరికా బోస్టన్ వెళ్లాల్సి ఉంది. అయితే కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంతో రేవంత్ ఈ రోజు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.



లండన్: రాజకీయ కారణాలతో కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణకు సంబంధించిన అన్ని అంశాలపై మాట్లాడతానని తెలిపారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ విషయాలపై ఈ రోజు (ఆదివారం) క్లుప్తంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. లండన్‌లో తన సమావేశాలు, కార్యక్రమాలు పూర్తయ్యాయని గత మూడు రోజులుగా తనకు లభించిన అపూర్వమైన మద్దతుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో

## మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం కొత్త శకంలోకి



- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.
- చరిత్రాత్మక చంద్రయాన్-3 చంద్రునిపై ల్యాండింగ్, ఆదిత్య-ఎల్1 సూర్య అన్వేషణ, అలాగే అంతరిక్షంలో భారతదేశ భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరుస్తున్న అద్భుతమైన స్పాడెక్స్ డాకింగ్ ప్రదర్శనల వరకు, ఇస్రో, మన శాస్త్రవేత్తల అసాధారణ విజయాలను మనం వేడుక చేసుకుంటామని వ్యాఖ్యానించారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలకు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రాత్మక చంద్రయాన్-3 చంద్రుని పై ల్యాండింగ్, ఆదిత్య-ఎల్1 సూర్య అన్వేషణ, అలాగే అంతరిక్షంలో భారతదేశ భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరుస్తున్న అద్భుతమైన స్పాడెక్స్ డాకింగ్ ప్రదర్శనల వరకు, ఇస్రో, మన శాస్త్రవేత్తల అసాధారణ విజయాలను మనం వేడుక చేసుకుంటామని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మిగతా 2లో

## ఏపీలో బడుల గురించి కూటమి సర్కారుది అసత్య ప్రచారం

### కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు

- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి



ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు మిగతా 2లో

## యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోంది



- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారిందన్న పీఎం
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

## దళారులపై ఉన్న ప్రేమ చేనేత కార్మికులపై ఏది?

### రేవంత్ రెడ్డి.. ఇదేనా మీరు చెప్పే అంతర్జాతీయ ప్రమాణాలు

- రాహుల్‌జీ.. మౌనమేల?
- ఢిల్లీలో ఒక న్యాయం, ఇక్కడ మరో న్యాయమా?
- జీవో 97పై హరీశ్‌రావు ఆగ్రహం
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు.



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులకు అందజేసిన మిగతా 2లో

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



- కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు.
- ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు.

కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. శబరిమలలో అయ్యప్ప స్వాములు మిగతా 2లో

## ప్రపంచ జలక్రీడల గమ్యస్థానంగా విశాఖ

- రాష్ట్రంలో వరల్డ్ స్పోర్ట్స్ ఈవెంట్లు నిర్వహిస్తాం.. భిన్న నేపథ్య దేశాలైనా క్రీడలతో ఐక్యంగా ఉండాలి
- విశాఖలో స్పోర్ట్స్ టూరిజానికి అపార అవకాశాలు.. అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లకు మెండుగా ఉపాధి
- ఏపీలో సమగ్ర క్రీడా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం.. బ్రిక్స్ సదస్సులో సీఎం చంద్రబాబు
- విశాఖలో ప్రారంభమైన 2 రోజుల సదస్సు.. భారత బృందానికి కేంద్ర మంత్రి మాండవీయ నేతృత్వం
- ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు.
- ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలబడ్డారని కొనియాడారు.

### టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి.. సీఎం చంద్రబాబు నివాళి..




ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మిగతా 2లో

## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం



- ఏఈ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి గొట్టిపాటి
- దళారుల మాటలు నమ్మవద్దని నిరుద్యోగులకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా 629 ఏఈ పోస్టుల భర్తీకి ఏర్పాట్లు పూర్తి
- లక్షకు పైగా దరఖాస్తులు.. పారదర్శకంగా నియామకాలు చేపడతామన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉద్యోగాల భర్తీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసేందుకు మిగతా 2లో

## అమెరికాతో యుద్ధంలో ఉన్నాం: కెనడా ప్రధాని సంచలనం

డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. అమెరికా తీసుకున్న ఈ చర్యను తమ దేశంపై జరిగిన ఆర్థిక దాడిగా ఆయన అభివర్ణించారు.ఇటీవల ఇరు దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు చివరి నిమిషంలో విఫలమయ్యాయి. అమెరికా విధించిన షరతులు తమ దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా, కీలక పరిశ్రమలను బలహీనపరిచేలా ఉన్నాయని, అందుకే తాము వాటిని అంగీకరించలేదని మార్క్ కార్నీ స్పష్టం చేశారు. "మీపై దాడి జరిగినప్పుడు, మీరు యుద్ధంలో ఉన్నట్లే భావించాలి. మాపై దాడి జరిగింది. అందుకే మేం కూడా యుద్ధంలోనే ఉన్నాం" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.ట్రంప్ నిర్ణయానికి ప్రతీకారంగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే స్టీల్, గృహోపకరణాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై తాము కూడా సుంకాలు విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. సుమారు 20 బిలియన్ డాలర్ల విలువైన కెనడా వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది.

## హర్మూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

అధికారికంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా చూపిస్తున్న ఒక మ్యాప్‌ను ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఆదివారం మరోసారి పోస్ట్ చేశారు. ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. సౌత్ కరోలినాలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ "నేను హర్మూజ్ జలసంధిని ప్రస్తుతం అమెరికా భూభాగంగానే చూస్తున్నాను" అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా నావికాదళం దిగ్బంధనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జలమార్గం గుండా రాకపోకలను అమెరికానే నియంత్రిస్తోందని, దీనిని అధికారికంగా అమెరికా భూభాగంగా ప్రకటించే ఆలోచనను కూడా ఆయన గతంలో ప్రస్తావించారు. ప్రపంచంలోని ఐదో వంతు సముద్ర చమురు రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుంది.ట్రంప్ వాదనలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం 'భ్రమలు' మాత్రమేనని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెం ఘరీబాబాది కొట్టిపారేశారు. అమెరికా తన హామీలను నెరవేర్చి, వైఖరి మార్చుకునేంత వరకు హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయీ వంటి ఇతర అధికారులు స్పష్టం చేశారు. తమపై అమెరికా కొత్తగా విధించబోయే ఆంక్షలను కూడా టెహ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించింది.

## అమెరికాకు సహకరిస్తే శత్రువులుగానే చూస్తాం

తమను ఒంటరిని చేసేందుకు అమెరికాతో కలిసే దేశాల ప్రయోజనాలపై దాడులు చేస్తామని, పొరుగు దేశాలు ఈ దిగ్బంధనంలో చేరితే హార్మూజ్ జలసంధి నుంచి ఒక్క చుక్క నూనె కూడా బయటకు వెళ్లకుండా అడ్డుకుంటామని స్పష్టం చేసింది.ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహ్సెన్ రెజాయీ శనివారం ఓ ప్రభుత్వ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. "అమెరికాకు సహకరించే దేశాలతో తెలుగు చర్చలు జరపబోము. ఈ విభాగానికి దూరంగా ఉండాలని కోరుతాం. వారు మా మాట వినకపోతే, వారి ప్రయోజనాలపై దాడులు చేయడం తప్ప మాకు మరో మార్గం ఉండదు" అని ఆయన హెచ్చరించారు. ఏళ్ల తరబడిగా అమెరికా ఆంక్షలను ఎలా ఎదుర్కోవాలో, చమురు అమ్మకాలను ఎలా కొనసాగించాలో తమకు బాగా తెలుసని రెజాయీ ధీమా వ్యక్తం చేశారు.ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌కు ఏ దేశమైనా ఆర్థికంగా జీవనాధారం కల్పిస్తే, వారిపై చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో కఠినమైన ఆర్థిక చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దీనిని 'ఎకనామిక్ వార్‌ఫేర్', 'ఎకనామిక్ డీ-డేగా' అభివర్ణిస్తూ ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ ప్రకటన నేపథ్యంలోనే ఇరాన్ నుంచి ఈ తీవ్ర స్పందన వచ్చింది.ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ కూడా స్పందించారు. ఇరాన్‌పై అమెరికా ప్రయోగిస్తున్న అన్ని చర్యల్లాగే ఈ ఆర్థిక ఆపరేషన్ కూడా విఫలమవుతుందని భావిస్తున్నామని అన్నారు. "చరిత్రలోనే అత్యంత కఠినమైన ఆంక్షలు', 'గరిష్ఠ ఒత్తిడి' వంటి గత ప్రయత్నాల్లాగే విఫలమయ్యాయి.

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

హైకోర్టు వరకు బీజేపీ లీగల్ సెల్ ద్వారా పూర్తిగా ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. భూభారతిని అడ్డుపెట్టుకొని 22ఏ నిషేధిత జాబితా పేరిట భూదోపిడి, సెటిల్‌మెంట్ల దందా జరుగుతోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అక్రమాలు జరిగిన ధరణి కంటే ఇప్పుడు భూభారతి పేరుతో అంతకంటే తీవ్రమైన దోపిడీ జరుగుతోందని దుయ్యబట్టారు. పీనుగలు తినేవాడు పోయి ఏనుగులు తినేవాడు వచ్చినట్లుగా ప్రస్తుత పరిస్థితి తయారైందన్నారు. కేవలం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సుమారు 4 లక్షల ఎకరాల భూములను రాత్రికి రాత్రే అక్రమంగా 22ఏ నిషేధిత జాబితాలోకి చేర్చారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ, దేవాదాయ భూములు మాత్రమే ఉండాల్సిన 22ఏలోకి దశాబ్దాలుగా మున్సిపల్ అనుమతులు పొంది, పన్నులు కడుతూ నివాసముంటున్న ప్రైవేటు ఇళ్లు, స్థలాలను ఉద్దేశపూర్వకంగా చేర్చి సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. 'భూముల క్లియరెన్స్‌కు గతంలో 10 శాతం బీఆర్ఎస్ వాటా తీసుకుంటే ఇప్పుడు 50 శాతం వాటా తీసుకుంటున్నారు. ప్రభుత్వాన్ని ఆర్.ఆర్. రియల్ ఎస్టేట్ కంపెనీగా మార్చారు. వంద ఎకరాల భూమి క్లియరెన్స్ కావాలంటే 50 ఎకరాలు ఇవ్వాలని ప్రభుత్వ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు'అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో భూదందాలు, సెటిల్‌మెంట్లు రాజ్యమేలుతున్నాయని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద దేశవ్యాప్తంగా కేంద్రమే 70 శాతానికిపైగా సబ్సిడీ భరిస్తూ ధాన్యం కొనుగోలు, రవాణా చేసి డీలర్ల కమీషన్ భరిస్తూ పేదలకు ఐదేసి కేజీల చొప్పున ఉచిత బియ్యం అందిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ లోగోను ముద్రిస్తుంటే తెలంగాణలో మాత్రం ప్రధాని మోదీ పేరు, కేంద్ర ప్రభుత్వ లోగో లేకుండా కేవలం సీఎం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటోలే వేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం కొత్త శకంలోకి

పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో, భారతదేశ అంతరిక్ష రంగం ఓ నూతన శకంలోకి ప్రవేశించిందని పేర్కొన్నారు.సంస్కరణలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెంపు, ×చీ-ూూజవ వంటి సంస్థలు మన జాతీయ అంతరిక్ష ఆశయాలకు దోహదపడేందుకు స్టార్టప్‌లు, పరిశ్రమలు, పరిశోధకులు, యువ ఆవిష్కర్తల కోసం ఒక బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్ర దిశగా గగన్‌యాన్ పయనిస్తోందని వెల్లడించారు. మన దీర్ఘకాలిక స్పేస్ విజన్ 2047లో భాగంగా భారతీయ అంతరిక్ష స్టేషన్ రూపుదిద్దుకుంటుండగా, రాబోయే ప్రయాణం మరింత స్ఫూర్తిదాయకంగా ఉందని వివరించారు. భారత్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్న ప్రతి శాస్త్రవేత్తకు, ఇంజినీర్‌కు, సాంకేతిక నిపుణుడికి, యువ మేధావులకు వందనాలు పవన్ కల్యాణ్ తెలిపారు.రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రముఖ ఆలయాలు, పుణ్య క్షేత్రాలకు రహదారులు అనుసంధానించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంకల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 100కుపైగా ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాలకు గ్రామీణ రహదారుల అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సుమారు రూ.120 కోట్ల అంచనా వ్యయంతో 205 కిలోమీటర్ల పొడవున ప్రధాన ఆలయ అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించారు.దీంతో మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాలకు భక్తులు సులభంగా చేరుకోగలుగుతారు. ఐఎస్ జగన్నాథపురం, అహోబిలం తదితర నరసింహ క్షేత్రాలతోపాటు వాడపల్లి కరకట్ట మార్గం, అర్ధగిరి, గంగమ్మ జాతర రోడ్లకు కొత్త కళ రానుంది. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లు కేటాయించారు. అందులో 40 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది.

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ఎదుర్కొన్న సమస్యలు.. మొత్తం హిందువులు ఎదుర్కొంటున్న సమస్య లాగా చూడాలని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో శబరిమల యాత్రకు వెళ్లే ఏపీలోని అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భూమి మీద పుట్టడమే మనం చేసుకున్న అదృష్టం అని తెలిపారు.కేరళంలో భక్తులు పడుతున్న బాధలు తాను అనుభవించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కేరళంలో ఉన్నది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. మనం చెప్పేది వింటారు.. కానీ ఏమి చేయరని ఆ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం నగదు కేవలం హైందవ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని తాను కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు.తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ.. వడ్డీ వసూల్ చేసే వాడు కాదన్నారు. హిందూవుల సమస్యల పోరాడడానికి రాముడు అయినా కావాలి.. పరశరాముడు అయినా కావాలని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల వద్ద వ్యాపారాలు చేసే వాళ్లు.. హిందువులే ఉండాలని టీటీడీ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం

ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో 629 ఏఈ పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి ఈ వివరాలను వెల్లడించారు.ఈ పోస్టుల కోసం లక్ష మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రలోభపెట్టే దళారుల మాటలను ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా డబ్బులు ఆశ చూపి మోసం చేయాలని ప్రయత్నిస్తే, బాధితులు నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామని గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ నియామకాల ద్వారా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

# హైదరాబాద్‌కు వచ్చాక అన్నీ మాట్లాడతా

సీఎం మునుపటి షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి అమెరికా బోస్టన్ వెళ్లాల్సి ఉంది. అయితే కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంతో రేవంత్ ఈ రోజు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.తన అమెరికా పర్యటనకు అనుమతిని రాజకీయ కారణాలతోనే నిరాకరించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశంపై లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం స్పందించారు. యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తాను హైదరాబాద్‌లో మాట్లాడతానని స్పష్టం చేశారు. ఈ పర్యటనకు అనుమతి లేకపోవడంతో.. బోస్టన్ వెళ్లకుండానే హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్నట్లు తెలిపారు.మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు చేరుకుంటానని సీఎం చెప్పారు. లండన్ పర్యటనలో అన్ని సమావేశాలు, కార్యక్రమాలు పూర్తి చేశానని వివరించారు. తన అమెరికా పర్యటనకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలతోపాటు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి గత బుధవారం అర్ధరాత్రి న్యూఢిల్లీ నుంచి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. లండన్ పర్యటన ముగించుకుని.. అనంతరం యూఎస్‌లో ఆయన పర్యటించాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించింది. ఆయన పర్యటనను ఎందుకు నిరాకరించామో కూడా వివరించింది. అయితే సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనను కేంద్రం కావాలనే అడ్డుకుందంటూ ఆయన మండిపడ్డారు. ఇంకోవైపు సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా విభాగం అసంతృప్తి వ్యక్తం చేసింది. గుజరాత్ సీఎంకు యుఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎంకు నిరాకరించడం.. ద్వంద్వ వైఖరికి నిదర్శమని ఆరోపించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు. కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడం వల్లనే తన అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని, ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. యూకే, యూఎస్ పర్యటనలకు ప్రభుత్వం ముందుగానే అనుమతులు కోరినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కేవలం లండన్ పర్యటనకే క్లియరెన్స్ ఇచ్చి, అమెరికా పర్యటనకు 'రాజకీయ కోణం' చూపిస్తూ అనుమతి నిరాకరించిందని సీఎం తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గళమెత్తి సీఎం రేవంతు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఖర్గేకు రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన లండన్ పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసిందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగాలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో తెలంగాణకు కీలకమైన భాగస్వామ్యాలు కుదిరాయని పేర్కొన్నారు. మరికొద్ది గంటల్లోనే తాను హైదరాబాద్‌కు చేరుకుంటానని, హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత కేంద్రం వైఖరి, పూర్తి అంశాలపై సవివరంగా మాట్లాడతానని సీఎం వెల్లడించారు.ప్రతిష్ఠాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ విద్య.. ప్రపంచ ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజ్ స్వల్పకాలిక కోర్సులు.. మన రాజధాని హైదరాబ్ఞ?లో అందుబాటులోకి వచ్చే దిశగా అడుగులు ముందుకుపడ్డాయి. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, పరిశోధన, వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడం, కొత్త స్టార్ట్‌పల అభివృద్ధి వంటి అంశాల్లో.. తెలంగాణ ప్రభుత్వం, కే ంబ్రిడ్జి వర్సిటీ కలిసి పనిచేసేందుకు వీలుగా ఒక ప్రత్యేక సహకార వ్యవస్థ ఏర్పాటుకానుంది. సీఎం రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనలో భాగంగా శనివారం లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీని సందర్శించారు. తెలంగాణ రైజింగ్ అధికారిక ప్రతినిధి బృందంతో కలిసి వర్సిటీ ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట, 'ఫ్రూగల్ ఏఐ' కో-చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు సానుకూలంగా స్పందించారు. కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# ప్రపంచ జలక్రీడల గమ్యస్థానంగా విశాఖ

స్వాతంత్ర్యోద్యమ సమయంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలబడ్డారని కొనియాడారు. ఆంధ్రకేసరిగా పేరు సంపాదించి తెలుగువారి సాహసం, పౌరుషానికి ప్రతీకగా నిలిచారని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ ఆయనను స్మరించుకున్నారు.'నిరాడంబరత, నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ, నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి వారినైనా ఎదిరించే గుణం కీ.శే.టంగుటూరి ప్రకాశం పంతులు గారి నైజం. ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన ఆంధ్రకేసరి తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ప్రతీక. ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఆ మహానుభావుని విశిష్ట వ్యక్తిత్వాన్ని, సాహస పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిద్దాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్సు గమ్యస్థానంగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రపంచస్థాయి క్రీడా ఈవెంట్లు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగే బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా శాఖల మంత్రుల సదస్సు శనివారం రాడిసన్ బ్లూ హోటల్‌లో ప్రారంభమైంది. మన దేశ బృందానికి కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే నాయకత్వం వహించారు. అభివృద్ధిలో యువత సహకారం, భాగస్వామ్యం మరింత బలోపేతం చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భాష, సంస్కృతి, భౌగోళికంగా భిన్నమైనా, క్రీడలతో బ్రిక్స్ దేశాలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ కేంద్రంగా బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. వాటర్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ టూరిజానికి విశాఖలో ఉన్న అపార అవకాశాలను వివరించారు. ఇక్కడ అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఏపీలో స్టేట్ అకాడమీలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో సమగ్ర క్రీడా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కేంద్రంగా పూర్తి ఎకో సిస్టమ్ వస్తుందన్నారు.

అనుభవాలకు సదవకాశం: మాండవీయ

కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్యం 2047 నాటికి లక్ష మంది యువ నాయకులను అభివృద్ధి చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని, ఆ స్ఫూర్తితో 'మై భారత్' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశామని చెప్పారు. అందులో 2.5 కోట్ల యువత పేర్లు నమోదు చేసుకొని చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. బ్రిక్స్ సమావేశం వల్ల అనుభవాలు పంచుకోవడానికి అవకాశం దక్కిందన్నారు. సభ్య దేశాల ప్రతినిధులు 'తల్లి పేరుతో ఒక మొక్క' నినాదంతో విశాఖలోని తొట్లకొండపై ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటారు.

గాలా డిన్నర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రిక్స్ సదస్సులో భాగంగా శనివారం రాత్రి నోవోటెల్ హోటల్‌లో గాలా డిన్నర్ కార్యక్రమం నిర్వహించారు. 'ఒకే సంస్కృతి-అనేక విశ్వాసాలు-ఒకే మానవత్వం' అనే సందేశంతో ప్రదర్శించిన కళారూపాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యంతో కార్యక్రమం మొదలైంది. 'ఆంధ్ర వైభవం, జనజీవన సంకల్పం-విశాఖపట్నం' పేరుతో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి ప్రత్యేకతను చాటిచెప్పారు. అలాగే గుజరాతీ, కేరళ, మణిపురి, అస్సాం రాష్ట్రాల సాంస్కృతిక వైభవం తెలియజేసేలా ప్రదర్శనలు ఇచ్చారు. చివరగా జాతి సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని రాష్ట్రాల కళాకారులు కలిసి చేసిన నృత్యం కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచింది. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు.జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?" అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు.

# ఏపీలో బడుల గురించి కూటమి సర్కారుది అసత్య ప్రచారం

చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. 'మనబడి నాడు-నేడు' కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ కు

చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా..? అని ప్రశ్నించారు. కానీ యూడైస్ గణాంకాల ప్రకారం.. 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450 కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు.ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222 కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.

# దళారులపై ఉన్న ప్రేమ చేనేత కార్మికులపై ఏది?

స్కూల్ యూనిఫారాలు అప్పుడే చినిగిపోవడం, మరి కొన్ని చోట్ల సరైన కొలతలు లేకుండా అందజేయడం పట్ల హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే మీరు.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా? ఇదేనా మీరు చెప్పే అంతర్జా తీయ ప్రమాణాలు రేవంత్ రెడ్డి? అని నిలదీశారు.రాష్ట్రంలో ఒకచోట యూనిఫారాలు అందలేదు.. అందినచోట కొలతలు సరిగ్గా లేవు. కుట్లు ఊడిపోతున్నాయి.. ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయి. రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ.. తెలంగాణ చేనేత కార్మికులపై లేదని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి.. కమీషన్ల కోసం బడా కార్పొరేట్ల నుంచి నాసిరకం యూనిఫారాలు తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారని విమర్శించారు."మఫత్‌లాల్ ముద్దు.. చేనేత వద్దు" అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా? అని హరీశ్ రావు నిలదీశారు. ఒకవైపు చేనేత కార్మికుల ఉపాధికి గండి.. మరోవైపు విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు.. దీంతో విద్యార్థులకు కష్టం.. చేనేత కార్మికులకు ఉపాధి నష్టం అన్నారు. నాసీరకం యూనిఫామ్?లపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారుఢిల్లీలో విద్యార్థులకు అన్యాయం జరిగితే వెళ్లి పరామర్శించిన రాహుల్ గాంధీ.. తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థులపై అమానుషంగా వ్యవహరిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని, రాహుల్‌గాంధీకి ఢిల్లీలో ఒక న్యాయం.. తెలంగాణలో ఇంకో న్యాయం ఉంటుందా? అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97పై హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నొక్కుతుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి జీవో 97 ఎందుకు రద్దు చేయించడం లేదని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లాలో ఒక సీఐ పాలిటెక్నిక్ విద్యార్థిపై దారుణంగా వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. తాను ఆర్థిక మంత్రిగా పనిచేసిన సమయంలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఒకేసారి 400 మంది కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరణ చేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ వ్యవస్థను కూలదోసేందుకు చూస్తున్నట్టు ఆరోపించారు. సమస్యలపై మంత్రిని విద్యార్థులు కలిసి విజ్ఞప్తి చేస్తే.. మంత్రి స్థానంలో ఉండి తప్పును సరిదిద్దుతామని చెప్పాల్సింది పోయి.. హామీ ఇవ్వలేనంటూ మాట్లాడడం ఆయన బాధ్యతారాహిత్య వైఖరికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు అధైర్య పడొద్దని పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, జీవో 97 రద్దయ్యేంత వరకు మీ వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. రాష్ట్రంలోని దాదాపు 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో తనను కలిసిన సర్వేయర్ల ప్రతినిధి బృందంతో ఆయన మాట్లాడారు. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సర్వేయర్ల పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించిన తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోంది

అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోందని, పెట్టుబడిదారులకు ఒక 'ఆయస్కాంతం'లా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీలను నిర్మిస్తోం దని ప్రశంసించారు.ఆదివారం ప్రధాని మోదీ తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నారు. "అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.దేశ యువతను కొనియాడుతూ "ఈ రోజు మన జెన్-జీ ఇంజనీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు, మన యువత గతంలో ఊహించని రంగాలలో పనిచేస్తోంది" అని అన్నారు.దేశీ డిజిటల్ మాధ్యమాలకు ఊపునిచ్చేలా 23 సూత్రాల కార్యక్రమాన్ని(రోడ్ మ్యాప్) ప్రధాని మోదీ సిద్ధం చేశారు. 2036లో భారత్‌లో జరిగే ఒలింపిక్స్ లక్ష్యంగా రాబోయే పదేళ్ల కాలానికి కార్య ప్రణాళికను ఆమోదించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనలో యువత, పాఠశాలలు, వ్యవస్థలు.. చివరకు సీనియర్ సిటిజన్లను కూడా భాగం చేస్తూ, దానిని ఓ జన బాహుళ్య కార్యక్రమంగా మార్చాలని ప్రధాని ఆశిస్తున్నారు. దీనికి కొనసాగింపుగా 23 సూత్రాల కార్యక్రమంపై కార్యదర్శులకు క్యాబినెట్ కార్యదర్శి లేఖ రాశారు.

ఆటలకు అగ్ర తాంబూలం: క్రీడలకు దేశంలో పెరిగిన ఆదరణను ప్రభుత్వం గుర్తించింది. విద్యార్థులను స్కూలు, కాలేజీ స్థాయిలో; యువజనులను పట్టణాలు, గ్రామాల స్థాయిలో సమీకరించి, ఆటలు ఆడించి వారిలోని విశేష ప్రతిభను బయటకు తీసుకురావాలని నిర్ణయించింది. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా దేశ యువతను కదిలించాలని సంకల్పించింది.

డిజిటల్‌కు ఊతం: దేశీ డిజిటల్ విధానాలను ప్రోత్సహించాలని మంత్రిత్వ శాఖలు, విభాగాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దీనికోసం జోహో, స్నామ్, అరట్టయి తదితర డాక్యుమెంట్ సంబంధిత ప్లాట్‌ఫ్లామ్‌ల ద్వారా మన ఏఐ, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లు తమ డేటా సెక్యూరిటీని మెరుగుపరుచుకోవాలని సూచించింది.

గోడలు లేని పాలన : కార్యదర్శులతో జరిపిన సమావేశంలో ప్రధాని మోదీ, వారికి రాసిన లేఖలో క్యాబినెట్ కార్యదర్శి ఒకే విషయం నొక్కి చెప్పారు. పనిచేస్తున్న విభాగాల ప్రయోజనాలను కాదు.. ప్రజల ప్రయోజనాలను ప్రధానంగా పట్టించుకోవాలంటూ ప్రభుత్వ యంత్రాంగ పరంగా సందేశం అందించారు. ఇంకా.. వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# తుమ్మల బాబుకు జనసేన నేతల అండ

**ఆరోపణలను ఖండించిన పార్టీ శ్రేణులు..**

**-రాజకీయ కుట్రల్లో భాగమేనంటూ వ్యాఖ్యలు.**

కాకినాడ (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23పిఠాపురం నియోజకవర్గ జనసేన రాజకీయాల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు చురుకుదనం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఆయనపై వస్తున్న ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు బహిరంగంగా మద్దతు ప్రకటించారు.జనసేన ఆవిర్భావానికి ముందునుంచే పవన్ కళ్యాణ్ వెంట రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న తుమ్మల బాబు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, శుభకార్యాలు, పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని చెబుతున్నారు.ఇటీవల ఆయనకు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలతో పాటు డీసీసీబీ చైర్మన్ పదవి దక్కడం, నియోజకవర్గ పార్టీ వ్యవహారాల్లో ఆయన క్రియాశీలత పెరగడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలోనే కొందరు నాయకులు ఆయనపై విమర్శలకు దిగుతున్నారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో సాగుతోంది.

### కుట్రలను ఖండిస్తున్నాం

తుమ్మల బాబుకు మద్దతుగా జనసేన నాయకులు, కార్యకర్తలు విడుదల చేసిన ప్రకటనలో ఆయనపై జరుగుతున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేని ఆరోపణలతో ఆయన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం సరికాదని పేర్కొన్నారు.2009లో యువరాజ్యం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, నాటి నుంచి నేటి వరకు పవన్ కళ్యాణ్ వెంట నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడిగా తుమ్మల బాబును వారు అభివర్ణించారు. ఇలాంటి సమయంలో జనసైనికులంతా ఐక్యంగా నిలిచి ఆయనకు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

### రాజకీయ కోణమేనా?

పిఠాపురం నియోజకవర్గంలో పార్టీపై పట్టుకోసం పలువురు నాయకులు ప్రయత్నిస్తున్న సమయంలో తుమ్మల బాబు క్రియాశీలతపై జరుగుతున్న ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనను లక్ష్యంగా చేసుకుని వస్తున్న విమర్శల వెనుక రాజకీయ కారణాలున్నాయా? అనే చర్చ పార్టీ శ్రేణుల్లో కొనసాగుతోంది .అయితే తుమ్మల బాబుపై వచ్చిన ఆరోపణల వాస్తవికత, వాటి



వెనుక ఉన్న రాజకీయ కోణంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆయనకు జనసేన నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా మద్దతు ప్రకటించడం పిఠాపురం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# భవన నిర్మాణ,కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..!!

వేంపల్లి (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలుతో పాటు 7సం లుగా పెండింగ్ లో ఉన్న క్లైయిమ్స్‌కు సంబంధిం?చి నిధులను అందించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసి బాదుల్లా అధ్యక్షులు జీ వేణుగోపాల్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లింగన్న లు విజ్ఞప్తి చేశారు.వేంపల్లి ఎస్టియు కార్యాలయంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు బళ్లారావు రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికుల 9 సంక్షేమ పథకాలు అమలు చేయాల ని 2020 ముందటి కార్డులను రెన్యూవల్ చేసి 2019 నుండి పథకాల కై దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.2019 నుండి కడప జిల్లాలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లు కార్మికులకు చెల్లించాలని 2020 ముందటి గుర్తింపు కార్డులను రెన్యూవల్



చేయాలని, గతంలో జరిగిన రుసుముకట్టి కార్మికులు పథకాలు పొందేందుకు అర్హులని ఇచ్చిన 298 జీవోని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రమాద భీమా,తాత్కాలికఅంగవైకల్యం (హాస్పిటలైజేషన్), శాశ్వత అంగవైకల్యం, పిల్లల చదువులు స్కాలర్షిప్ పథకాల ఊసెత్తకుండా ఎన్నికల హామీ అమలు చేసేసామని కూటమి చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించడంహాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రసూతి 20 వేలు రూపాయలు నుంచి 40 వేల రూపాయలు పెంచి ఇవ్వాలని సహజ మరణం అయితే 60వేలు రూపాయలు నుంచి లక్ష రూపాయలు ఇవ్వాలని కార్మికుని అలాగే కార్మికుల కూతురి వివహ బహుమతి ఆదేశాలు అనుసరించి 40 వేలు చెల్లించేలా కార్మిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో భవనిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ యోసోబు, ఉపాధ్యక్షులు బాలాజీ నాయకులు ఈశ్వరయ్య నాగేశ్వరరావు హనుమంతు చలపతి వెంకటరమణ చంద్ర గుప్తా శ్రీను వెంకటయ్య పాల్గొన్నారు.

## గుత్తిలో లాంఛనంగా ఈవి బైక్స్ నూతన షోరూం ప్రారంభం.



గుత్తి((స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఆదివారం నిర్వాహకులు భీమ,రంగస్వామి ఆధ్వర్యంలో బీమా ఈవి బైక్స్ నూతన షోరూంను లాంచనంగా ప్రారంభించారు. ముందుగా భీమ షోరూం నిర్వాహకులు రంగస్వామి,భీమ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి,నూతన ఎలక్ట్రానిక్ బైక్ షో రూమ్ ను లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు భీమ, రంగస్వామి మాట్లాడుతూ.. కస్టమర్లు బడ్జెట్ కు తగ్గట్టుగా కంపెనీ ఇవి బైక్ ల ధరలను నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం పెట్రోల్ ధరలు పెరుగుతుండడంతో ప్రతి ఒక్కరూ బైక్ ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ నూతన ఈవి బైక్స్ షోరూమ్ ను ప్రారంభించామన్నారు. తమ వద్ద 10 మోడల్స్ లో ఆరు రకాల ఈవి బైక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. బైక్ ధర రూ.38వేల నుంచి 1,50,000 వరకు ఈవెన్ బైకులు అందుబాటులో ఉన్నాయన్నారు మరిన్ని వివరాలకు అనంతపురం రోడ్డులో హీరో హోండా షో రూమ్ పక్కన గల బీమా ఈవి బైక్స్ షోరూంకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమా మరియు రంగస్వామి కుటుంబ సభ్యులు, కస్టమర్లు పాల్గొన్నారు.

## గుంతకల్ లో మదీన పెట్ స్పా ను ప్రారంభించిన వర్తమాన హీరోయిన్ ప్రముఖ ఫోక్ సింగర్ శ్రావణి శివకుమార్.



గుతి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23అనంతపురం జిల్లా గుంత కల్ పట్టణం లోని నియర్ అబీద్ స్కాన్ సెంటర్ 60 ఫీట్స్ రోడ్ లో షబ్బీర్ ఆధ్వ ర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మదీన పెట్ స్పా ను ఆది వారం వర్తమాన హీరోయిన్ ఫోక్ సింగర్ శ్రావణి శివకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రావణి శివకుమార్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మదీన పెట్ స్పా నిర్వాహకులు షబ్బీర్ కి శుభాకాంక్షలు అని, ఈ అవకాశాన్ని గుంతకల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు.కడప కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేద్దాం..!!

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పిలుపు.**

కడప (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 జిల్లా వ్యాప్తంగా దళితులు , కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ,పిఎన్ఎమ్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో నేడు కడప కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, లక్ష్మీదేవి, జిల్లా కోశాధికారి వెంకట సుబ్బయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సావిత్రమ్మ హాజరవుతున్నట్లు తెలిపారు.ముఖ్యంగా స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల దాటిన దళితుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక సామాజిక సమస్యలు తీవ్రంగా ఎదుర్కొ టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ స్మశాన సమస్య ,నీళ్ల సమస్య, డ్రైనేజీ సమస్య ,ఇండ్లు లేక ,ఉపాధి లేక, రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయంలో ప్రవేశం లేకపోవడం తదితర వివక్షతో అనేక రకాల ఇబ్బందులు,సమస్యలు ,కష్టాలు,బాధలు ఎదుర్కొం టున్నారని తెలిపారు .ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా




సామాజిక శంఖారావం పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారని తెలిపారు. కనుక జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం , సామాజిక సమస్యలు ఎదుర్కొం టున్న అన్ని రకాల ప్రజానీకం 24న కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సీఎస్ఐ ఉన్నత పాఠశాల స్థలాన్ని వాణిజ్యానికి లీజుకు ఇవ్వడం సిగ్గు చేటు,..!!




**పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న**

కడప (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 ఎంతో చరిత్ర గల కడప సీఎస్ఐ ఉన్నత పాఠశాలను నిర్వీర్యం చేస్తూ ఆ స్థలాలను దోచుకొనేందుకు చేస్తున్న ప్రయత్నలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకువాలని పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు.ఆదివారం నగరంలో పీడీఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ ..మొట్ట మొదట నుండి ఈ స్థలాలు వున్నది కేవలం విద్య, ధార్మికల కోసం మాత్రమే కానీ వ్యాపారాల కోసం కాదన్నారు. వేలాది మంది ఇక్కడ చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థానాలలో వున్నారన్నారు. కడపలోనే ఎంతో మందికి విద్యా బుద్దులు నేర్పిన ఆ స్కూల్ అన్యాక్రాంతం అవుతుందడం ఎంతో బాధాకరమన్నారుకడప నగరంలో ఇంత దారుణం జరుగుతున్న ప్రముఖ వ్యక్తులుగా చలామణి అవుతున్న చెప్పుకొనే వారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కడప దేశంలోని మొత్తం సిఎస్ఐ స్కూల్ మాత్రమే కాకుండా అక్కడ వున్న సిఎస్ఐ స్థలాలు కూడా విద్య ధార్మిక అవసరాలకు ఉపయోగించాల్సి ఉండగా ఇదే విధంగా గతంలో ప్రయివేట్ వ్యక్తులకు అప్పనంగా లీజుల పేరుతూ ఇచ్చారని వాటిలో ఇప్పుడున్న రిలయన్స్ మార్ట్, మయూర బేకరి కూడా ఉన్నాయి అన్నారు. ఎంతో మందికి విద్యా ప్రధాతగా వున్నా సిఎస్ఐ పాఠశాల ఆస్తులు రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ , పీడీఎస్ యు జిల్లా నగర నాయకులు మహేశ్, దుర్గేష్, ఉపేంద్ర, పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్ బస్సు ప్రమాదం పై సమగ్ర విచారణ జరపాలి,..!!

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజషన్ రాష్ట్ర కార్యదర్శి జి. లింగమయ్య...**

కొండూరు(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 కొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామ సమీపంలోని తారక రామ కాలువలో శ్రీచైతన్య పాఠశాలకు చెందిన బస్సు ప్రమాదానికి గురై కాలువలో పల్టీ కొట్టిన ఘటనపై అధికారులు తక్షణ మేస్పందించాలి. ప్రమాద సమయం లో బస్సులో సుమారు 20 మంది విద్యార్థులు ఉన్నట్లు



సమాచారం.బస్సు కాలువలో పడిపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ,రైతులు వెంటనే అక్కడికి చేరుకుని విద్యార్థులను బస్సు నుంచి బయటకుతీసేందుకు,సహాయపడటం అభినందనీయం. పాఠశాల విద్యార్థులనుతరలించే బస్సులకు సంబంధించి ఫిట్నెస్,సర్టిఫికెట్, పర్మిట్లు,డ్రైవర్ అర్హతలు,బస్సు కండిషన్,వేగ నియంత్రణ, అత్యవసర ద్వారాలు మరియు ఇతర భద్రతా ప్రమాణాల ను అధికారులు వెంటనే తనిఖీ చేయాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల బస్సుల పై రవాణా శాఖ,విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (=ూా) డిమాండ్ చేస్తోంది. విద్యార్థుల ప్రాణాలకు సంబంధించిన విషయంలోఎలాంటి నిర్లక్ష్యాని కీ తావులేకుండా,ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించి బాధ్యుల పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని =ూా రాష్ట్ర కార్యదర్శిలింగమయ్య డిమాండ్ చేశారు....

## సమ్మె వద్దు.. సమస్యలు పరిష్కరిస్తాం

ఇవాళ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన నిరవధిక బంద్‌ను విరమించుకోవాలని ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మెల ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలతోనే సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారు చర్చలకు సహకరించాలని కోరారు. హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన ఛార్జీల సవరణపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఆడంబరాలకు దూరంగా లాస్య పుట్టినరోజు వేడుకలు

**పేద పిల్లలకు నూతన దుస్తుల పంపిణీ**

కాకినాడ: (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 జనసేన పార్టీ నాయకులు, డీఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేగల నాగేంద్ర కుమార్తె చిరంజీవి లాస్య పుట్టినరోజు సందర్భంగా కాకినాడ నగరంలో సేవా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేగల నాగేంద్ర సమకూర్చిన నూతన దుస్తులను ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ భగవంతుని



పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా నిర్వహిస్తూ పేదలు, అవసరమైన వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్న దేగల నాగేంద్రను ఎంపీ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల జాబితాను పరిశీలించిన బీజేపీ బీఎల్ఏ చిట్టా మధు



కాకినాడ (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23: గొల్లప్రోలు బాలికల ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహి స్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డే కార్యక్ర మంలో భాగంగా ఆదివారం బీజేపీ బీఎల్ఏ చిట్టా మధు పాల్గొన్నారు. పోలింగ్ స్టేషన్ నంబర్ 61లో బూత్ లెవెల్ అధికారితో కలిసి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిశీలించారు.కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఫారం-6, 7, 8 దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని పరిశీలించారు. గొల్లప్రోలు మున్సిపాలిటీలో గతంలో ఉన్న 20 వార్డులను 23 వార్డులకు పెంచుతూ జారీ చేసిన జీవో, తదనుగుణంగా పెరిగిన పోలింగ్ బూత్‌ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పులు, సవరణలు తదితర అంశాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, మ్యాపింగ్ ఓటర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాడలో చెత్త సేకరణకు ఈ-ఆటో ప్రారంభం





కాకినాడ (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 గొల్లప్రోలు: మండలంలోని దుర్గాడ గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో అందించిన ఎలక్ట్రిక్ ఈ-ఆటోను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు ఈ వాహనాన్ని వినియోగించను న్నారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్, ఏపీ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ, మండల అభివృద్ధి అధికారి ఎన్. సెలట్ రాజు, పంచాయతీ అభివృద్ధి అధికారి జె. భీమగంగాధర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి వర్ష బాధిత కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఆర్థిక భరోసా

**--బాధిత కుటుంబాలను పరామర్శించిన ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదురి కిశోర్**





కాకినాడ (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23యు.కొత్తపల్లి: భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అండగా నిలిచారు. యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురం పంచాయతీ పరిధిలోని ముమ్మిడ వారిపోడు గ్రామానికి చెందిన పోతురాజుల సత్యనారాయణ ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది.పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం, రెండు బస్తాల బియ్యం, కూరగాయలు అందించారు. కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకుని, కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.కార్యక్రమంలో ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్, శ్రీరాంపురం గ్రామ ఇన్‌చార్జి వెంకటరమణ, సీతయ్య కాపు, గంగాధర్, మణికంఠ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వర్షాలు, ప్రకృతి విపత్తులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలవడమే జనసేన పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

## రౌడీషీటర్లకు ఎస్సై నాగార్జున కౌన్సిలింగ్




ప్యాపిలి ((స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 23 ప్యాపిలి పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సై నాగార్జున ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం రౌడీషీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ లో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలన్నారు. ప్రజల శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ స్టాక్ మార్కెట్ పతనం..కొద్దిసేపట్లోనే 4 లక్షల కోట్లు ఖతం

దేశీయ స్టాక్ మార్కెట్లోశుక్రవారం (ఏప్రిల్ 19న) షార్ప్ కరెక్షన్ కనిపించింది. మిడిల్ ఈస్ట్‌లో




పెరుగుతున్న ఉద్రిక్తత, దేశంలో లోక్‌సభ ఎన్నికలు సహా పలు అంశాల ఒత్తిడుల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు నష్టాల్లో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో ఉదయం ఒక దశలో సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు పడిపోయి 72000 దిగువకు చేరగా, నిఫ్టీ కూడా 150 పాయింట్లు పతనమై 21800 స్థాయికి చేరుకుంది. దీంతో బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీలు వరుసగా 250, 705 పాయింట్లు కోల్పోయాయి. ఛానల్ ఫాలో అవ్వండిఈ క్రమంలో బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టెక్ సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉండగా, అపోలో హాస్పిటల్, , భారతి ఎయిర్‌టెల్, బ్యాంక్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉన్నాయి. ఐటీ, మెటల్, ఆటో, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో మార్కెట్‌లో గరిష్ట అమ్మకాలు నమోదవుతున్నాయి. ఫలితాల తర్వాత ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు 3 శాతం పడిపోయాయి.అంతకుముందు గురువారం సెన్సెక్స్ 454 పాయింట్లు నష్టపోయి 72,488 వద్ద ముగిసింది. ఏప్రిల్ 18న క్రితం సెషన్‌లో నమోదైన రూ. 393.38 లక్షల కోట్లతో పోలిస్తే ఈరోజు ఇన్వెస్టర్లు రూ. 4.18 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో మార్కెట్ విలువ రూ. 389 లక్షల కోట్లకు చేరుకుంది.

## రాణించిన ఇన్ఫోసిస్

### క్యూ4లో రూ.7,969 కోట్ల లాభం.




### రూ.28 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సంస్థ రూ.7,969 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6,128 కోట్ల లాభంతో పోలిస్తే 30 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 1.3 శాతం ఎగబాకి రూ.37,441 కోట్ల నుంచి రూ.37,923 కోట్లకు చేరుకున్నది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయంలో వృద్ధి 1-3 శాతంగా ఉంటుందని తన గైడెన్స్‌లో పేర్కొంది.2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.1,53,670 కోట్ల ఆదాయంపై రూ.26,233 కోట్ల లాభాన్ని గడించింది. క్రితం ఏడాదిలో ఇది రూ.1,46,767 కోట్ల ఆదాయంపై రూ.24,095 కోట్ల లాభాన్ని నమోదు చేసుకున్నది.గతేడాది మొత్తానికి ప్రతిషేరుకు రూ.20 తుది డివిడెండ్‌తోపాటు ప్రత్యేక డివిడెండ్ కింద రూ.8 కేటాయించింది.జర్మనీకి చెందిన టెక్నాలజీ సంస్థఇన్-టెక్‌ను కొనుగోలు చేసింది. పూర్తిగా నగదు రూపంలో జరిగిన ఈ ఒప్పందం విలువ 450 మిలియన్ యూరోలు (రూ.4 వేల కోట్లు).కంపెనీ ఉద్యోగులు 7.5 శాతం తగ్గి 3,43,234 నుంచి 3,17,240కి తగ్గారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో 17.7 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నది.ప్రస్తుతం సంస్థ వద్ద 848 మిలియన్ డాలర్ల విలువైన నగదు నిల్వలు ఉన్నాయి. గతేడాది కంటే ఇది 11 శాతం అధికం.'వచ్చే ఆర్థిక సంవత్సరంలో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకునే అవకాశాలున్నాయి. ఇండస్ట్రీస్, ఆర్థిక సే వల విభాగాలకు పెరుగుతున్న డిమాం డే కారణం. తయారీ రంగం గతేడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేసుకోవచ్చును. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చులను తగ్గించుకోవడానికి అధిక ప్రాధాన్యతనిస్తాం.

## ఈవీ పాలసీ సమావేశానికి టెస్లా హాజరు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: భారతీయ నూతన విద్యుత్తు ఆధారిత వాహనాల విధానంపై గురువారం జరిగిన భాగస్వాముల సమావేశంలో టెస్లా సలహాదారు పాల్గొన్నారు. దేశంలో అమల్లోకి తేనున్న ఈ కొత్త ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ) పాలసీకి సంబంధించి మార్గదర్శకాల కోసం ఆటోమొబైల్ ఇండస్ట్రీ వర్గాల నుంచి కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలను తీసుకుంటున్నది. ఈ క్రమంలోనే ఆయా ఈవీల తయారీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతుండగా, టెస్లా తరఫున ఆ సంస్థ సలహాదారు (ది ఆసియా గ్రూప్) కూడా పాలుపంచుకున్నట్టు ఓ ఉన్నతాధికారి తెలిపారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్.. భారత్‌లో పర్యటిస్తున్న క్రమంలో ఇది ప్రాధాన్యతను సంతరించుకున్నది. కాగా, వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారీదారు విన్‌ఫాస్ట్ కూడా ఈ సమావేశానికి హాజరైంది. అలాగే మారుతీ సుజుకీ, హ్యుందా య్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా, స్కోడా ఆటో, ఫోక్స్‌వాగన్, రెనాల్ట్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీ కంపెనీల ప్రతినిధులూ హాజరైనట్టు సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ.. కొత్త ఈవీ పాలసీ వివరాలను ఆయా సంస్థల ప్రతినిధులకు తెలియపర్చింది. కాగా, ఈ నెల 22తో మొదలయ్యే వారంలో మస్క్, మరికొందరు టెస్లా ఉన్నతాధికారులు భారత్‌కు రానున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరో అవార్డు




శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 18: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మరో అవార్డు వరించింది. తాజాగా 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అండ్ దక్షిణాసియా 2024' అవార్డును అందుకున్నది. జర్మనీకి చెందిన స్కైట్రాక్స్ ప్రతియేటా ఇచ్చే ఈ అవార్డుకు భారత్ నుంచి జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్(జీహెచ్ఐఏఎల్) ఎంపికైంది. ఈ నెల 17న జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన ప్యాసింజర్ టర్మినల్ ఎక్స్‌పో-2024లో ఈ అవార్డును జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్ సీఈవో ప్రదీప్ పణికర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగిందని, ముఖ్యంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేయనున్నట్లు ప్రకటించారు. విమానాశ్రయంలో పనిచేసే ఉద్యోగుల పనితీరు, స్నేహ పూర్వక, సమర్థత ఆధారంగా ఈ అవార్డుకు ఎంపికైంది. విమానాలకు సంబంధించిన సమాచారం అందించడంలో సిబ్బం ది చురుగ్గా వ్యవహరించడం, ముఖ్యంగా ఇమ్మిగ్రేషన్, సెక్యూరిటీ స్టాఫ్, షాప్స్, ఫుడ్ అండ్ బేవరేజస్ అవుట్‌లెట్లలో స్టాఫ్ పనితీరు మెరుగ్గావుండటం వల్లనే ఇది సాధ్యమైందని పణికర్ తెలిపారు.ఐదు ఎయిర్‌పోర్ట్‌లకు చోటుటాప్-100 బెస్ట్ విమానాశ్రయాల్లో దేశానికి చెందిన ఐదింటికి చోటు లభించిందని స్కైట్రాక్స్ విడుదల చేసిన జాబితాలో వెల్లడించింది. వీటిలో ఢిల్లీకి చెందిన ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి 36వ స్థానం వరించింది. అలాగే బెంగళూరు ఎయిర్‌పోర్ట్ 69వ స్థానం నుంచి 59వ స్థానానికి మెరుగుపరుచుకున్నది. అలాగే హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 61వ స్థానంలో నిలిచింది.

## ఇన్ఫీ లాభం రూ.7, 969 కోట్లు




ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికానికి (క్యూ4) ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 30 శాతం వృద్ధితో రూ.7,969 కోట్లకు చేరుకుంది...ఇన్ఫీ లాభం రూ.7, 969 కోట్లుక్యూ4లో 30 శాతం వృద్ధి నమోదురూ.37,923 కోట్లకు పెరిగిన ఆదాయం2024-25 ఆదాయ వృద్ధి అంచనా 1-3%ఒక్కో షేరుకు మొత్తం రూ.28 డివిడెండ్న్యూఢిల్లీ: ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికానికి (క్యూ4) ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 30 శాతం వృద్ధితో రూ.7,969 కోట్లకు చేరుకుంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఇదే త్రైమాసికానికి కంపెనీ లాభం రూ.6,128 కోట్లుగా ఉంది. కాగా, 2023-24 క్యూ4లో ఇన్ఫీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 1.3 శాతం పెరిగి రూ.37,923 కోట్లుగా నమోదైంది. 2022-23లో ఇదే కాలానికి రూ.37,441 కోట్ల ఆదాయం గడించింది. కంపెనీ నిర్వహణ లాభాల మార్జిన్ క్యూ4లో 20.1 శాతానికి తగ్గగా.. 2023-24 మొత్తానికి 20.7 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఇన్ఫీ నికర లాభం 8.9 శాతం వృద్ధితో రూ.26,233 కోట్లకు చేరుకోగా.. ఆదాయం 4.7 శాతం పెరిగి రూ.1,53,670 కోట్లుగా నమోదైంది.

### 7.5 శాతం తగ్గిన ఉద్యోగులు

క్యూ3తో పోలిస్తే క్యూ4లో నికరంగా 5,423 మంది ఉద్యోగులు తగ్గారు. దాంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఉద్యోగుల సంఖ్య వార్షిక ప్రాతిపదికన 7.5 శాతం (25,994 మంది) తగ్గి 3,17,240 మందికి పరిమితమైంది. ఇన్ఫోసిస్ వార్షిక ఉద్యోగుల సంఖ్య తగ్గడం గడిచిన 23 ఏళ్లలో ఇదే తొలిసారి. అంతేకాదు, వరుసగా ఐదు త్రైమాసికాలుగా కంపెనీ ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కాగా, క్యూ4లో సంస్థ ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 12.6 శాతానికి తగ్గింది.

### 1,770 కోట్ల డాలర్ల భారీ ఆర్డర్లు

క్యూ4లో కంపెనీకి 450 కోట్ల డాలర్ల భారీ కాంట్రాక్టులు దక్కగా.. 2023-24 మొత్తానికి ఈ విలువ ఆల్‌టైం రికార్డు స్థాయి 1,770 కోట్ల డాలర్లకు పెరిగిందని ఇన్ఫోసిస్ వెల్లడించింది. "క్లయింట్లకు తమపైన ఉన్న బలమైన నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని ఇన్ఫీ ఎండీ, సీఈఓ సలీల్ పరేఖ్ అన్నారు.

### డివిడెండ్ బొనాంజా

గత ఆర్థిక సంవత్సరానికి గాను ఇన్ఫీ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.20 తుది డివిడెండ్‌తో పాటు రూ.8 ప్రత్యేక డివిడెండ్‌ను సైతం ప్రకటించింది. ఇందుకు అర్హులైన వాటాదారులను మే 1న ఎంపిక చేసి, జూలై 1న చెల్లింపులు జరుపనున్నట్లు కంపెనీ వెల్లడించింది. గతంలో ప్రకటించిన రూ.35.5 డివిడెండ్‌తో కలిపి 2023-24కు గాను కంపెనీ చెల్లించే డివిడెండ్ మొత్తం రూ.63.5కు చేరుకోనుంది.

### ఏడీఆర్‌లు 8 శాతం డౌన్

ఈ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) ప్రకటించిన ఆదాయ వృద్ధి అంచనా నిరాశాజనకంగా ఉండటంతో న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రీ-మార్కెట్ ట్రేడింగ్‌లో ఇన్ఫోసిస్ అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్ (ఏడీఆర్) దాదాపు 8 శాతం వరకు క్షీణించాయి. 2024-25లో స్థిర కరెన్సీ ఆధారిత ఆదాయ వృద్ధి 1-3 శాతంగా ఉండవచ్చని కంపెనీ అంచనా వేసింది. అయితే, ఈసారి కంపెనీ ఆదాయ వృద్ధిని 2-6 శాతం స్థాయిలో అంచనా వేయవచ్చని భావించిన మార్కెట్ వర్గాలకు నిరాశే ఎదురైంది. గత ఆర్థిక సంవత్సరానికి (2023-24) తొలుత అంచనా వేసిన 4-7 శాతం ఆదాయ వృద్ధితో పోలిస్తే కంపెనీ ఈసారి అంచనాలను చాలా తగ్గించింది. అయితే, 2023-24 ఆదాయ వృద్ధి అంచనాను ప్రతి త్రైమాసికంలోనూ తగ్గిస్తూ వచ్చిన కంపెనీ.. క్యూ3 ఫలితాల ప్రకటన సందర్భంగా 1..5-2 శాతానికి కుదించింది. "2023-24 ఆర్థిక సంవత్సరం ఆదాయ వృద్ధితో పోలిస్తే 2024-25 ఆదాయ వృద్ధి అంచనా అధికమే అయినప్పటికీ వ్యత్యాసం చాలా స్వల్పం. ఇండస్ట్రీల వారీగా చూస్తే, ఆర్థిక సేవల రంగం ముఖచిత్రం ఈ ఆర్థిక సంవత్సరంలో మెరుగ్గా కన్పిస్తోంద"ని ఇన్ఫోసిస్ సీఈఓ పరేఖ్ అన్నారు.

### రూ.4,000 కోట్లకు జర్మన్ కంపెనీ కొనుగోలు

జర్మనీకి చెం దిన ఇన్-టెక్ కంపెనీలో 100 శాతం వాటాను 45 కోట్ల యూరోల (దాదాపు రూ.4,000 కోట్లు)కు కొనుగోలు చేయబోతున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఈ డీల్ పూర్తిగా నగదు రూపంలో జరగనుంది. ఇన్-టెక్ కంపెనీ ఈ-మొబిలిటీ, కనెక్టెడ్ అండ్ అటానమస్ డ్రైవింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆఫ్ రోడ్ వెహికిల్స్, రైల్ రోడ్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో ఈ కొనుగోలు ప్రక్రి య పూర్తి కావచ్చని అంచనా. జర్మనీకి చెందిన దిగ్గజ వాహన కంపెనీలతో విస్తృత సంబంధాలు కలిగి ఉన్న ఇన్-టెక్ కొనుగోలు ఇన్ఫోసిసకు ఆటోమోటివ్ రంగంలో భవిష్యత్ తరం టెక్నాలజీ సేవలందించేందుకు దోహదపడనుంది. ఇన్-టెక్‌లో 2,200 మంది పనిచేస్తున్నారు. జర్మనీతో పాటు ఆస్ట్రియా, చైనా, యూకే, చెక్ రిపబ్లిక్, రొమేనియా, స్పెయిన్, ఇండియాలో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## 9.30 లక్షల కోట్లు ఫట్ వరుస లాభాలతో రికార్డుల్ని సృష్టించిన దేశీయ స్టాక్ మార్కెట్లు..

ఇప్పుడు వరుస నష్టాలతో అల్లాడిపోతున్నాయి. నాలుగు రోజులుగా సూచీలు పతనం దిశగానే అడుగులు వేస్తుండటంతో లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. 9.30 లక్షల కోట్లు ఫట్నాలుగు రోజులుగాకరిగిపోతున్న మదుపరుల సంపదవరుస నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లుసెన్సెక్స్ 455, నిఫ్టీ 152 పాయింట్లు పతనం3 నిమిషాల్లోనే 319 పాయింట్లు దిగిన బీఎస్ఈ ప్రధాన సూచీముంబై, ఏప్రిల్ 18: వరుస లాభాలతో రికార్డుల్ని సృష్టించిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ఇప్పుడు వరుస నష్టాలతో అల్లాడిపోతున్నాయి. నాలుగు రోజులుగా సూచీలు పతనం దిశగానే అడుగులు వేస్తుండటంతో లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో నమోదైన సంస్థల మార్కెట్ విలువ గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో రూ.9,30,304.76 కోట్లు హరించుకుపోయింది. అంతకుముందు రూ.400 లక్షల కోట్లకుపైనే ఉండటం గమనార్హం. కానీ ఇప్పుడు రూ.3,92,89,048.31 కోట్లుగానే ఉన్నది. హెవీ వెయిట్ షేర్లతోపాటు మిడ్, స్మాల్‌క్యాప్ సూచీల్లోని షేర్లూ అమ్మకాల ఒత్తిడికి లోనవుతుండటంతో మార్కెట్లు నిలబడలేకపోతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా అంతకంతకూ దిగజారిపోతున్నది.తీవ్ర ఒడిదొడుకులుమదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతుండటంతో సూచీలు వరుస నష్టాలకు లోనవుతున్నాయి. గురువారం బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 454.69



పాయింట్లు లేదా 0.62 శాతం పడిపోయి 72,488.99 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,107.38 పాయింట్లు కోల్పోవడం గమనార్హం. కాగా, మధ్యాహ్నం వేళ ఇన్వెస్టర్లు ఒక్కసారిగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో కేవలం 3 నిమిషాల్లోనే సెన్సెక్స్ ఏకంగా 319 పాయింట్లు దిగజారింది. 1:31 నిమిషాలకు 73,135.50 వద్ద ఉన్న సెన్సెక్స్.. 1:34 నిమిషాలకు 72,817.03 వద్దకు పడింది. మార్కెట్‌లో నెలకొన్న హెవీ సెల్లింగ్ ప్రెషర్‌కు ఇది అద్దం పడుతున్నది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 152.05 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణించి 22 వేల స్థాయికి దిగువన 21,995.85 వద్ద నిలిచింది. ట్రేడింగ్ సమయంలో గరిష్ఠ స్థాయి 22,326.50, కనిష్ఠ స్థాయి 21,961.70 మధ్య సూచీ ఊగిసలాడటం.. తీవ్ర ఒడిదొడుకులకు నిదర్శనంగా నిలుస్తున్నది.నెస్లే షేర్లు ఢమాల్నెస్లే షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చిన్నారుల కోసం నెస్లే అమ్ముతున్న పాల ఉత్పత్తుల్లో చక్కెర స్థాయిలు మోతాదుకు మించి ఉన్నాయన్న వార్తలతో ఒక్కసారిగా అలజడి చెలరేగింది. ఈ నేపథ్యంలోనే ఒక్కరోజే 3 శాతానికిపైగా నెస్లే షేర్ విలువ క్షీణించింది. ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున షేర్లను వదిలించుకునే దిశగా వెళ్లారు. ఫలితంగా సంస్థ మార్కెట్ విలువ రూ.8,137.49 కోట్లు తగ్గి రూ.2,37,447.80 కోట్లకు పరిమితమైంది. బీఎస్ఈలో 3.31 శాతం దిగజారి రూ.2,462.75 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 5.40 శాతం పడిపోవడం గమనార్హం. అటు ఎన్ఎస్ఈలోనూ 2.94 శాతం పతనమై రూ.2,471 వద్ద ఉన్నది. అయితే గత ఐదేండ్లలో తమ బేబీ ఫుడ్ ఉత్పత్తుల్లో యాడెడ్ షుగర్స్‌ను 30 శాతం మేర తగ్గించామని నెస్లే ఇండియా చెప్తున్నది. ఇదిలావుంటే బ్యాంకింగ్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, చమురు-గ్యాస్, ఆటో, రియల్టీ, కమోడిటీస్ షేర్లలో సెల్లింగ్ ప్రెషర్ బాగా కనిపించింది. బీఎస్ఈ మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలూ 0.39 శాతం, 0.06 శాతం చొప్పున నష్టపోయాయి.

## స్పీకర్ లు లాంచ్! ప్రత్యేకతలేంటి. ధర వివరాలు

శాంసంగ్ సంస్థ బెంగళూరులో జరిగిన శాంసంగ్ అన్‌బాక్స్ మరియు డిస్కవర్ ఈవెంట్‌లో ఫోటో ఫ్రేమ్ మరియు స్పీకర్ గా వాడటానికి వీలుగా ఉండే కొత్త స్పీకర్‌ను బుధవారం విడుదల చేసింది.ఈ మ్యూజిక్ ఫ్రేమ్‌గా పిలువబడే పరికరంను స్వతంత్ర స్పీకర్‌గా లేదా టీవీ తో కలిపి ఉపయోగించుకోవచ్చు.బెంగళూరులో జరిగిన శాంసంగ్ అన్‌బాక్స్ మరియు డిస్కవర్ ఈవెంట్‌లో ఈ కొత్త స్పీకర్ ను



లాంచ్ చేసారు. ఈ మ్యూజిక్ ఫ్రేమ్ ధర రూ. 29,990 గా ఉంది. అయితే ఈ పరికరం యొక్క ఖచ్చితమైన లభ్యతను శాంసంగ్ ఇంకా ప్రకటించలేదు. అయితే, సంస్థ యొక్క మరియు స్మార్ట్ టీవీలను ప్రీ-ఆర్డర్ చేసే వారు ఈ మ్యూజిక్ ఫ్రేమ్‌ను కాంప్లిమెంటరీ యూనిట్‌గా ఉచితంగా పొందవచ్చు.ఈ సంవత్సరం ప్రారంభంలో లాస్ వెగాస్‌లో జరిగిన వార్షిక కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో ఈ మ్యూజిక్ ఫ్రేమ్ మొదటిసారిగా పరిచయం చేసారు. ఈ పరికరం డిజిటల్ ఆర్ట్ మరియు చిత్రాలను ప్రదర్శించగల స్క్రీన్‌తో కూడిన స్పీకర్ మరియు స్టీరియో ప్రభావాన్ని సృష్టించడానికి బహుళ మ్యూజిక్ ఫ్రేమ్ పరికరాలను జతచేయవచ్చు.ఈ స్పీకర్ లు దాని స్వంత రిమోట్ కంట్రోల్‌తో రానప్పటికీ, వినియోగదారులు మ్యూజిక్ ఫ్రేమ్‌ను నియంత్రించడానికి అదే రిమోట్‌ను కూడా ఉపయోగించవచ్చు.ఇది గది అంతటా ధ్వనిని వ్యాప్తి చేయడానికి మూడు స్పీకర్లు మరియు వేవ్‌గైడ్‌ను కలిగి ఉంది. అదనంగా, %ు%-సింఫనీ టెక్నాలజీ ని కూడా కలిగి ఉంటుంది. ఈ స్పీకర్‌ను ఎంపిక చేసిన శాంసంగ్ స్మార్ట్ టీవీలతో జత చేయడం ద్వారా రెండు పరికరాల్లో ఆడియోను ఒకే సమయంలో ప్లే చేయడం ద్వారా మ్యూట్ చేయకుండా చేయవచ్చు.ఆప్టిమైజ్ చేయబడిన ఆడియో నాణ్యతను అందించడానికి ఈ స్పీకర్ టెక్నాలజీ ని ఉపయోగించి పరిసరాలను స్కాన్ చేయవచ్చు మరియు కొలవవచ్చు.ఈ చిన్న పరికరం ఆరు స్పీకర్లతో అమర్చబడింది మరియు మరియు డాల్బీ డిజిటల్ ప్లస్ వంటి టెక్నాలజీ లకు అనుకూలంగా ఉంటుంది. ఇది 120వరకు ధ్వనిని ఉత్పత్తి చేయగలదు. బ్లూటూత్ లేదా ని ఉపయోగించి మ్యూజిక్ ఫ్రేమ్‌ను స్మార్ట్‌ఫోన్ లేదా స్మార్ట్ టీవీకి కనెక్ట్ చేయవచ్చు.ఇది ఆప్టికల్-ఇన్ కనెక్టివిటీకి కూడా మద్దతు ఇస్తుంది. ఈ స్పీకర్ గూగుల్ అసిస్టెంట్ మరియు అలెక్సాతో కూడా పనిచేస్తుంది. ఇంకా, కి సపోర్ట్ చేస్తుంది.ఈ మ్యూజిక్ ఫ్రేమ్ స్మార్ట్‌థింగ్స్ డాంగిల్‌తో స్మార్ట్‌థింగ్స్ కు హబ్‌గా కూడా పని చేస్తుంది. ఇది వివిధ శామ్‌సంగ్ స్మార్ట్ హోమ్ పరికరాలను నియంత్రించడానికి మరియు పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది.గిజ్‌బాట్ తెలుగు వెబ్‌సైట్ గాడ్జెట్లు సహా ఇతర టెక్ న్యూస్‌కు సంబంధించిన ఆసక్తికరమైన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా వార్తల కోసం సోషల్ మీడియా ఖాతాలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌టెల్ 5విస్తరణ




ఆంధ్రప్రదేశ్‌లో గత ఆరు నెలల్లో 5 వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎయిర్‌టెల్ హైలైట్ చేసింది. తన నెట్‌వర్క్ విస్తరణ ప్రణాళిక ద్వారా తన సేవలను మొత్తం రాష్ట్రమంతటా సమర్థవంతంగా విస్తరించిందని, కస్టమర్‌లు 5ని స్వీకరించే ప్రక్రియను సులభతరం చేసిందని కంపెనీ పేర్కొంది. నెట్‌వర్క్ ద్వారా కవర్ చేయబడిన ల్యాండ్‌మార్క్ ప్రదేశాలుఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి, అమరావతి స్థూపం, తిరుమల తిరుపతి దేవస్థానం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు మరియు అరకు లోయ వంటి సుందరమైన పర్యాటక ప్రదేశాలు వంటి ఐకానిక్ నిర్మాణ అద్భుతాలను కవర్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ అంతటా తన 5 విస్తరణను కొనసాగిస్తున్నట్లు ఎయిర్‌టెల్ సూచించింది.ఆంధ్రప్రదేశ్ లో 7.9 మిలియన్ల మంది వినియోగదారుల మైలురాయిపై వ్యాఖ్యానిస్తూ, భారతి ఎయిర్‌టెల్, "ఆంధ్రప్రదేశ్‌లో 5ని విస్తృతంగా స్వీకరించడానికి అవసరమైన నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను నిర్మించడంలో మేము గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాము. అపరిమిత 5 సేవల యొక్క శక్తిని ఆస్వాదించడానికి అప్‌గ్రేడ్ చేసిన మా విలువైన వినియోగదారులకు మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు ట్రూకాలర్ కొత్త టూల్ విడుదల..!




భారత్‌లో ఫోన్ వినియోగదారులు ఎక్కువగా స్పామ్ కాల్స్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ట్రూకాలర్ సరికొత్త టూల్‌ను లాంచ్ చేసింది.ఈ మేరకు వేదికగా సంస్థ అధికారిక ప్రకటన చేసింది. భారీ స్థాయిలో స్పామ్ కాల్‌ను గుర్తిస్తుందని సంస్థ వెల్లడించింది.ఈ స్పామ్ టూల్ విడుదల సందర్భంగా ట్రూకాలర్ సహ వ్యవస్థాపకుడు అలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో తమ వినియోగదారుల కోసం దీన్ని రూపొందించినట్లు చెప్పారు. తన వినియోగదారుల రక్షణ కోసం నిర్దేశిత లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. మరింత మెరుగ్గా ఈ కొత్త టూల్ స్పామ్ కాల్స్‌ను నియంత్రిస్తుందని చెప్పారు.దీంతోపాటు ట్రూకాలర్ ఇటీవలే ట్రూకాలర్ ఫర్ వెబ్ సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. యూజర్లు మరింత సౌకర్యవంతంగా ఈ ట్రూకాలర్ సేవలను వినియోగించుకొనేందుకు ఈ సర్వీసులను ప్రారంభించినట్లు సంస్థ తెలిపింది. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ యూజర్లను మాత్రమే ఈ వెబ్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.అన్ని విండోస్, బ్రౌజర్లలోనూ ట్రూకాలర్ వెబ్ పనిచేస్తుందని సంస్థ వెల్లడించింది. దీని ద్వారా మెసెజ్‌లను పంపడం, రిసీవ్ చేసుకోవచ్చు. అయితే ఇందుకోసం ఫోన్ నంబర్‌ను లింక్ చేయాల్సి ఉంటుంది. ఫోన్ నంబర్‌ను లింక్ చేశాక.. ట్రూకాలర్ వినియోగదారుల బిజినెస్ మెసెజ్‌లు, ఇన్‌స్టంట్ మెసేజ్‌లు, మెసేజ్‌లను చూసేందుకు వీలుంటుంది. దీంతోపాటు 100 వరకు డేటాను బదిలీ చేసుకోవచ్చు.సైబర్ మోసాలు, ఆన్‌లైన్ నేరాలు భారత్‌లో రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో 2024 లో టెలికాం రెగ్యులేటరీ ఆథారిటీ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వానికి కీలక సిఫార్సులు చేసింది. ఎవరు ఫోన్ చేసిన వారి పేరు మొబైల్ డిస్‌ప్లేపైన కనిపించేలా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సప్లిమెంటరీ సర్వీసులను అన్ని టెలికాం సంస్థలు తమ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ట్రాయ్ సిఫార్సు చేసింది.ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకున్న వారి పేర్లు మాత్రమే వారు కాలింగ్ చేసినప్పుడు డిస్‌ప్లే పైన కనిపిస్తున్నాయి. థర్డ్ పార్టీ యాప్‌లు వినియోగిస్తున్నట్లయితే క్లౌడ్ సోర్స్ ఆధారిత వివరాలు కనిపిస్తున్నాయి. టెలికాం నియంత్రణ సంస్థ సిఫార్సులు అమల్లోకి వస్తే ఎవరూ ఫోన్ చేసినా వారి వివరాలు వెల్లడి అవుతాయి. పంచుకోగలరు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com